www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

శుక్రవారం 11, జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 248 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily



AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure




## సమాధానాలు చెప్పట్లే

వివరాలు 2లో..

### సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు.



## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ-చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వార్త 2లో

## యశోదలో కేసీఆర్‌కు చికిత్స

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రి లో చేరారు. సోమాజిగూడలోని య శోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మే రకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీ ఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీ క్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూ డా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడి యం స్థాయులు మానిటర్ చేయడా నికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు.



ఆరోగ్యం కుదుట పడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవా లని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- త్వరలోనే ఆర్డినెన్స్
- ఆ తర్వాతే ఎన్నికలు
- క్యాబినెట్ ఆమోదం
- పొంగులేటి, పొన్నం వెల్లడి

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు.

వార్త 2లో






## కల్తీకల్లు బాధితులకు 10 లక్షల పరిహారం

వివరాలు 2లో..

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్

## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరు గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధా కరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభు త్వం అన్ని విధాలుగా అండగా నిలవాల న్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

### పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు



వార్త 2లో



## ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

వివరాలు 2లో..

### సిఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ

## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయి నట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్‌రావు

## సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# కల్తీకల్లు బాధితులకు 10 లక్షల పరిహారం

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్టు- స్పష్టంగా తెలుస్తోంది. ఎ-క్సై-÷-సజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మ-క్సై-÷-కంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎ-క్సై-÷-సజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి‘ అని రామచందర్‌రావు అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

## సిఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు- వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు- రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

## పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

## భద్రాద్రి అభివృద్ధికి చర్యలు ఏవీ

## దృష్టి సారించని మంత్రి తుమ్మల

**భద్రాద్రి, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో మంత్రి తుమ్మల అధికారులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రిలాగా కాకాపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

## ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి

## మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్ధవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు




## త్వరలోనే ఆర్డినెన్స్ ఆ తర్వాతే ఎన్నికలు

## క్యాబినెట్ ఆమోదం

## పొంగులేటి, పొన్నం వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినెట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.



# రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి

### వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులతో కలిసి బిఆర్ఎస్ నిరసన.

### వ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం రైతుల పడిగాపులపై మండిపాటు.





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చకపోగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి విమర్శించారు. వ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ఇబ్రహీంపట్నం వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రైతుల గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించి రెండున్నర నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో పది శాతం కూడా పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో మీ సేవా కేంద్రాలు ఇతర కేంద్రాల్లో కూడా నమోదు చేస్తుంటే మన రాష్ట్రంలో పట్టించుకునే నాథుడే లేదని మండిపడ్డారు. కేవలం వ్యవసాయ విస్తరణాధికారికి మాత్రమే ఆన్ లైన్ లాగిన్ ఇవ్వడంతో సగటున రోజుకు నలభై మందికి మించి నమోదు చేయలేకపోతున్నారని చెప్పారు. రైతు గుర్తింపు కార్డుకు నమోదు చేయకుంటే రైతుబంధు , రైతుబీమా , పియం కిసాన్ పథకాలు నిలిచిపోతాయనే ఆందోళనతో రైతులు నమోదు కేంద్రాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పొలం పనులు వదులుకొని రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే కాంగ్రెస్ పాలకులకు రైతుల కష్టాలు కనిపించడం లేదని దుయ్యబట్టారు. సగం మంది రైతులకు రుణమాఫీ ఎగగొట్టి , రెండు దఫాలు రైతుబంధు ఎగగొట్టి , క్వింటాలుకు 500 బోనస్ ఎగగొట్టి , ఈ దఫా సగం పొలాలకు రైతుబంధు ఎగగొట్టి నమ్మిన రైతులను కాంగ్రెస్ నట్టేట ముంచిందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో కరోనా కష్టకాలంలో కూడా ఊరూరా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలను కొనే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలపై , రైతులకిచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామల వారీగా రైతు గుర్తింపు కార్డుల నమోదు కోసం తేదీలు ప్రకటించాలని , ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేయాలని , మీ సేవా కేంద్రాల్లో కూడా నమోదుకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్ , మండల రైతు విభాగం కార్యదర్శి ఏనుగు సుధాకర్ రెడ్డి , ఖాల్సా రైతుబంధు అధ్యక్షుడు బూడిద నర్సింహారెడ్డి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైసయ్య , యువజన విభాగం కార్యదర్శి ఈసరి మహేందర్ , రైతు నాయకులు గోపాల్ , శంకరయ్య , చంద్రశేఖర్ , శ్రీశైలం , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం...?

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బంగారు మహేష్...!!



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పనిచేస్తున్న... ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో గురువారం రోజు గురు పౌర్ణమి సందర్భంగా... ఉపాధ్యాయ గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రుల తరువాత విద్యార్థులను క్రమశిక్షణతో విద్యా బోధన చేసి ఎంతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గురువులకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చి..మంచి ఉద్యోగాలు..ఉన్నంత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంగారు మహేష్, ,ప్రధాన కార్యదర్శి కక్కేర్ల గణేష్,, ఉప అధ్యక్షుడు రాపెల్లి చక్రపాణి, శక్తి కేంద్రం ఇంచార్జ్ దాసారం భాస్కర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నీల కనకయ్య, మండల కన్వీనర్ జూకంటి గణేష్, బూత్ అధ్యక్షులు రాంబాబు, సందెల రాములు, అనిల్, కంటెం బాలరాజు, బాబు, డాక్టర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల జలాలతో బచ్చన్నపేట చెరువులను, కుంటలను నింపాలి....

### జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి..



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని అన్ని చెరువులను, కుంటలను గోదావరి జలాలతో నింపాలని... దేవాదుల పంపింగ్ (ఏ.ఈ)కి జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్ లు కలసి వినతి పత్రం అందజేసి... గోదావరి జలాలతో బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల చెరువులను, కుంటలను వెంటనే నింపాలని డిమాండ్ చేశారు.

# సిరిసిల్ల టివి9 విలేకరి మృతి బాధాకరం

### మృతుని కుటుంబానికి కోటిరూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### రాష్ట్రంలో ప్రతి జర్నలిస్ట్ కు జీతభత్యాలు ఇండ్ల స్థలాలు, రాయితీ పథకాలు అందించాలి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**



గత మూడు రోజుల క్రితం సిరిసిల్ల లో టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ గుండెపోటుతో మరణించడం బాధాకరం అని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు. మాజీవ ంంత్రి కెటిఆర్ ఇలాక అయిన టు వంటి సిరిసిల్ల అనేక రకాలుగా అభివృద్ధి చెందిం దని, కొడంగల్ ను అదే తరహాలో అభివృద్ధి చేస్తానని అనేకసార్లు చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి కనీసం సొంత ఇల్లు లేకపోవడం, అంటే రాష్ట్రంలో జర్నలిస్ట్ ల పరిస్థితి ఎలా ఉందో చెప్పనవసరం లేదన్నారు. ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, జర్నలిస్ట్ లను అన్ని విధాలుగా ఆదుకోవాలని,అన్నారు. మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ కుటుంబానికి కోటిరూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, డబుల్ బెడ్రూం ఇళ్ళు కట్టించి, మృతుని సంతానం ముగ్గురు పిల్లల చదువు భారాన్ని ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాం డ్ చేశారు. మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.

# ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు కూకుంట్లలాలు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎవరైనా మరణించిన గాని లేదా ప్రమాదంలో గాయాలైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కుటుంబ భరోసా అనే ఒక గొప్ప పథకాన్ని చేపట్టడం జరిగింది అన్నారురాష్ట్రవ్యా ప్తంగా ఇప్పటివరకు 138 మందికి ఆర్థిక సాయం అం దించడం జరిగిందని తెలిపారుప్రమాదానికి గురై గాయాలైన ఎంతోమందికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందిఅందులో భాగంగానే ఈరోజు పది రూపాయల కుటుంబ భరోసా సభ్యులుగా ఉండి ప్రమాదానికి గురై గాయాలైన కోదాడ మండల ఫోటోగ్రాఫర్ లు శ్యామల సైదులు, పులి సైదులు, రాజేష్ లకు, కుటుంబ భరోసా ద్వారా ఆర్థిక సహాయం జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు ఆధ్వర్యంలో చెక్కులు అందజేయడం జరిగింది, అదేవిధంగా ప్రభుత్వంఫోటోగ్రాఫర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలి ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన ఫోటో కెమెరాలు వీడియో కెమెరాలు సబ్సిడీ రూపంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా ఇంచార్జ్ గొట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి చేపూరి లక్ష్మణ్ బాబు స్టూడియో సురేష్, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు హరి వర్మ స్టూడియో వీరబాబు, హమద్, నాగరాజు, సైదాచారి, విష్ణు, నరసింహారావు, వీరన్న, సైదా, రమేష్ , నాగరాజు, నరేష్, ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది....

# ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీస్ కు తాళం



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల 9,10 తరగతుల గుడ్ల పెండింగ్ బిల్లులు 10 నెలల నుండి ఇవ్వని ప్రభుత్వం, వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న మాట్లాడుతూ,ఇబ్రహీంపట్నం మధ్యాహ్న భోజనం కార్మికులకు 9,10 క్లాస్ ల గుడ్ల బిల్లులు 10 నెలల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు ఇవ్వాలని సంవత్సరం నుండి కార్మికులు ఎంఈఓ ఆఫీసు, ఎస్ టి ఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీసు, తిరిగి తిరిగి యాష్టకుని ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీసుకు తాళం వేయడం జరిగింది. 10 స్కూల్ లో మధ్యాహ్న భోజన కార్మికులు మా బిల్లులు వచ్చేంతవరకు మేము తాళం తీయమని, తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు తరంగ్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షులు అధ్యక్షులు నిట్టు జగదీష్, మధ్యాహ్న భోజన కార్మికులు, భీమమ్మ, మంజుల,కల్పన,మార్తా జయమ్మ,సుక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# అభ్యాసన సామార్థ్యాలలో జిల్లా భేష్...!

### దేశ వ్యాప్తంగా... 50 ఉత్తమ జిల్లా లో జనగామ కి చోటు...!!

### కలెక్టర్ ప్రత్యేక చొరవ తో..ఫరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎన్ ఏ ఎస్ -2024) లో జిల్లా విద్యార్థుల ఉత్తమ ప్రతిభ...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా గత డిసెంబర్ లో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల 3,6,9 తరగతి విద్యార్థులకు ఫరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎన్ఎస్ఏ -2024) లో జరగగా...దీని ఫలితాలు ఇటీవలే వెల్లడల్లాయి... తరగతులకు సంబంధించి అన్ని అంశాలలో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా దేశవ్యాప్తంగా మొదటి 50 ఉత్తమ ప్రతిభ కనబరిచిన.. జిల్లాలలో జనగామ జిల్లా స్థానం సంపాదించిందని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు . ఎన్ ఏ ఎస్పరీక్ష కోసం జిల్లా లో అమలుపరిచిన ప్రత్యేక కార్యాచరణ గురించి కలెక్టర్ మాటల్లోనే ఆగస్టు మాసం నుండే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయడం జరిగింది. ఎస్సీఈఆర్టీ, రాష్ట్ర విద్య శాఖ సహకారంతో వారు నిర్ణయించిన కార్యక్రమాలకు తోడు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 3, 6 ,9 తరగతులు బోధించే ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి రిసోర్సు గ్రూపును ఏర్పాటు చేసుకున్నాం.ఈ రిసోర్స్ గ్రూపు.. వారి సబ్జెక్టులలో ప్రశ్నల నిధి తయారుచేసి అన్ని పాఠశాలలకు అందజేసి,ఆయా పాఠశాలలోని మూడు , ఆరు , తొమ్మిది తరగతుల విద్యార్థులచే అభ్యాసం చేయించారు. అలాగే ప్రతి నెల ఎన్ ఏ ఎస్ ప్రిపరేషన్ పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి రెగ్యులర్ గా ఫాలోప్ చేయడం జరిగింది. ప్రతి నెల ఎమ్. ఈ. ఓ ల ఆధ్వర్యంలో మండల స్థాయి, కాంప్లెక్స్ స్థాయిలో కూడ సమీక్షలు నిర్వహించాము. ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఎన్ ఏ ఎస్ ప్రశ్నల పత్రాలపై,ప్రశ్నల సరళి మీద ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ల ద్వారా రూపొందిన ప్రశ్న పత్రాలతో జిలా వ్యాప్తంగా మాదిరి పరీక్షలను నిర్వహించాము రాష్ట్ర అధికారులు నిర్దేశించిన నమూనా పరీక్షలు కాకుండా జనగామ జిల్లాలో ప్రత్యేకంగా మోడల్ టెస్టులను నిర్వహించి చివరగా గ్రాండ్ మోడల్ టెస్ట్ కూడా నిర్వహించి విద్యార్థుల సన్నద్ధతను ఎప్పటికప్పుడు జిల్లాలో 3 వ తరగతిలో 33 పాఠశాలలకు చెందిన 640 మంది విద్యార్థులకు,6 వ తరగతిలో 27 పాఠశాలలకు చెందిన 688 విద్యార్థులకు,9 వ తరగతిలో 31 పాఠశాలలకు చెందిన 805 విద్యార్థులకు మొత్తం 91 పాఠశాలలకు చెందిన 2133 మంది విద్యార్థులకు ఈ సర్వే నిర్వహించడం జరిగింది. ఎన్ ఏ ఎస్ పరీక్ష పై ప్రతి రోజు ప్రత్యేక పీరియడ్ నిర్వహించడం జరిగింది.ఫార్మాటివ్ అస్సెస్మెంట్ టెస్ట్ ,సమ్మెటివ్ అసిమెంట్ టెస్ట్ లలో కూడా ఎన్ ఏ ఎస్ ఆధారిత ప్రశ్నలను రూపొందించి విద్యార్థులకు పరీక్షలు పెట్టడం జరిగింది.ముఖ్యంగా కలెక్టర్ పాఠశాల స్థాయిలో ప్రతి నెల లో నిర్వహించే ఎన్ ఏ ఎస్ పరీక్షల ఫలితాల పాఠశాల వారిగా ప్రధానోపాధ్యలతో సమీక్ష నిర్వహించడం ,మంచి పలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు అభినందించడం,అలాగే ఇతర ప్రాధానోపాధ్యా యులో మంచి పలితాలు సాధించడానికి ప్రేరాణత్మనకగా ప్రోత్సహించారు విద్యాశాఖ అధికారులు కూడా వారి పర్యవేక్షణలో తప్పనిసరిగా ఎన్ ఏ ఎస్ లో విద్యార్థుల కు ఇచ్చే శిక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టీ వారి అభ్యసన స్థాయిలను మెరుగుపర్చడానికి సలహాలు ,సూచనలు ఇచ్చి ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు ఎం ఏ ఎస్ పై దృష్టి పెట్టేలాగా చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా అధికారులు అన్ని సబ్జెక్ట్ ల సబ్జెక్ట్ ఫోరం ప్రతినిధులతో ప్రతి నెల సమావేశం నిర్వహించి... పాఠ్యాంశాలపై, పాఠ్యాంశాలపై ఎం ఏ ఎస్ మాదిరి ప్రశ్నలను రూపొందించి, వాటి పిడిఎఫ్ లను అన్ని పాఠశాలలకు పంపించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది. 3 వ తరగతి విద్యార్థులు ఓఎంఆర్ షీట్ లో సమాధానాలు గుర్తించే క్రమంలో చేసే పొరపాట్లను ముందుగా గుర్తించి వారికి ప్రత్యేకంగా మాదిరి ఓఎంఆర్ షీట్లను ఇచ్చి వాటిపై ప్రాక్టీస్ చేయించడం చేశాం. ఆగస్టు నెల కనీసం చదవడం, వ్రాయడం రాని చదువులో వెనుకడిన విద్యార్థులను గుర్తించి వారి కొరకు రీడింగ్ అండ్ రైటింగ్...(ఆర్డబ్ల్యూఈ) అనే కార్యక్రమాన్ని రూపొందించి ఎంప్లాయ్మెంట్ చేయడం జరిగింది. దాని ద్వారా విద్యార్థులకు ప్రశ్న పత్రాలలోని ప్రశ్నలను చదవడం సులభంగా అయింది.ఆ తర్వాత ఎన్ ఏ ఎస్ లో సులభమైన ప్రశ్నలకు విద్యార్థులు తప్పనిసరి సరైన సమాధానాలు ఇచ్చేటట్లుగా తీర్చి దిదేటట్లుగా చేశారు. ఆ తర్వాత మధ్యస్థాయి పిల్లలను కష్టమైన ప్రశ్నకు సమాధానాలు గుర్తించడం పై శిక్షణ ఇవ్వడం చేశారు. ఆ రకంగా అన్ని స్థాయిల విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం మంచి ఫలితాల సాధనకు దోహద పడింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఓబీసీలకు క్రిమిలేయర్ ప్రతిబంధకం

**ఓబీసీ రిజర్వేషన్ల అమలుకు క్రీమీలేయర్ నిబంధనలే ఇప్పుడు ఓబీసీ వర్గాలకు ప్రతిబంధకాలవుతున్నాయి. రిజర్వేషన్ ఫలాలను అందకుండా దూరం చేస్తున్నాయి. క్రీమీలేయర్ ఆదాయ పరిమితిని గత ఎనిమిదేండ్లుగా పెంచకపోవడం ఒక కారణమైతే, మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో క్రీమీలేయర్ నిర్ధారణ చేయకపోవడం మరొకటి. వీటిపై క్షేత్రస్థాయి అధికారులకు అవగాహన లేకపోవడం ప్రధాన కారణం. వెరసి ఓబీసీ ఉద్యోగులకు చెందిన పిల్లలు రిజర్వేషన్ ఫలాలను పొందకుండా పోతున్నారు. ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారు. దీనిపై సత్వరమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలె. నిబంధనలు పక్కాగా అమలు చేసేందుకు పూనుకోవాలె.సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలను కల్పించాలనే ఉద్దేశమే దేశంలో రిజర్వేషన్ల ఏర్పాటుకు పునాది.**



అయితే ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కానీ, ఓబీసీ వర్గాలకు మాత్రం ప్రభుత్వాలే కల్పిస్తున్నాయి. దీనిపై ఓబీసీ వర్గాలు సుదీర్ఘకాలం పాటు పోరాటాలు చేశారు. ఫలితంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి 27 శాతం రిజర్వేషన్‌ను 1990లో మండల్ కమిషన్ కల్పించింది. అయితే, దాన్ని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు ఓబీసీ రిజర్వేషన్లను సమర్థించినా క్రీమీలేయర్ (సంపన్నశ్రేణి) అంశాన్ని తెరమీదికి తీసుకువచ్చింది. విశ్రాంత జస్టిస్ ఆర్‌ఎన్ ప్రసాద్ నేతృత్వంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయగా, అది క్రీమీలేయర్ పదాన్ని నిర్వచించింది. ఓబీసీల్లో ఉన్నత ఉద్యోగులు, సంపన్న శ్రేణికి రిజర్వేషన్ వర్తింపజేయరాదని వెల్లడించింది. నాన్ క్రీమీలేయర్‌కు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందాలని నిర్ణయించింది. అంతవరకు బాగానే ఉన్నా, ఇప్పుడు క్రీమీలేయర్ నిబంధనలే ఓబీసీ వర్గాలకు శాపంగా పరిణమిస్తున్నాయి. ఆదాయ పరిమితిని పెంచకపోవడం, క్రీమీలేయర్ నిబంధనలపై అధికారు ల అవగాహన రాహిత్యంతో రిజర్వేషన్ ఫలా లు దక్కని దుస్థితి నేడు నెలకొన్నది. దీనిపై ప్రభుత్వాలు తక్షణం దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది.క్రీమీలేయర్ నిబంధనల్లో ప్రధానమైంది ఓబీసీ వర్గాల వార్షిక ఆదాయ పరిమితి. ప్రభు త్వ ఉద్యోగులు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారిని మినహాయించి ప్రొఫెషనల్స్, వాణిజ్య, వ్యాపారస్థులు, ప్రైవేటుగా ప్రాక్టీసు చేస్తున్న డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఇన్కమ్‌టాక్స్ కన్సల్టెంట్లు, ఆర్కిటెక్టులు, కంప్యూటర్ ప్రొఫెషనల్స్, సినీ ఆర్టిస్టులు, రచయితలు, జర్నలిస్టులు, క్రీడాకారులు, వ్యవసాయదారులు చాలామందికి దీన్ని వర్తింపజేస్తారు. ఇక క్రీమిలేయర్ విధానాలను నిర్దేశిస్తూ 1993లో డీవోపీటీ స్పష్టం గా నోటిఫికేషన్ ఇచ్చింది. వ్యవసాయ ఆదాయాన్ని మినహాయించి ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చే వార్షిక ఆదాయాన్ని పరిగణన లోకి తీసుకోవాల్సి ఉన్నది. ఆ ప్రకారం నాడు వ్యవసాయేతర వార్షిక ఆదాయ పరిమితి రూ.లక్షగా నిర్ధారించారు. ఆ తర్వాత 2004 లో క్రీమీలేయర్‌కు సంబంధించి వార్షిక ఆదా య పరిమితిలో పలు మార్పులు చేశారు. ప్రతీ మూడేండ్లకు ఒకసారి ఈ పరిమితిని సమీక్షించాల్సి ఉన్నది. జాతీయ బీసీ కమిషన్ సిఫారసులు, డీవోపీటీ, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆమోదంతో వార్షి క పరిమితిని పెంచుతూ రావడం పరిపాటిగా మారింది.తలసరి ఆదాయం, కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సీపీఐ), ద్రవ్యోల్బణం ఆధారం గా ఆదాయాన్ని నిర్ధారిస్తారు. అందులో భాగంగా 2004లో ఓబీసీ క్రీమీలేయర్ ఆదా య పరిమితిని రూ.లక్ష నుంచి రూ.2.5 లక్షలకు, 2008లో రూ.4.5 లక్షలకు, 2013లో రూ.6 లక్షలకు, చివరిసారిగా 2017లో రూ.8 లక్షలకు పెంచారు. నాటినుంచి నేటి వరకూ ఎనిమిదేండ్లు గడిచినా ఆదాయ పరిమితిని సమీక్షించలేదు. దీంతో ఓబీసీ వర్గాలు తీవ్రం గా నష్టపోతున్నాయి. వాస్తవంగా గతంలోనే ఓబీసీల క్రీమీలేయర్ వార్షిక ఆదాయ పరిమితిని సమీక్షించి రూ.8 లక్షల నుంచి 15 లక్షల కు పెంచాలని డీవోపీటీ కమిటీ నిర్ణయించింది. అంతేకాదు, పార్లమెంటరీ కమిటీ సైతం అనేక సార్లు ఇదే విషయమై సిఫారసు చేసింది. కానీ, కేంద్రం మాత్రం క్రీమీలేయర్ ఆదాయ పరిమితిని సవరించేందుకు ససేమిరా అంటున్నది. కమిటీ సిఫారసు ఆధారంగా కేంద్రం జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు ఒక డ్రాఫ్ట్ నోట్‌ను గతంలోనే పంపింది. క్రీమీలేయర్ వార్షిక ఆదాయ పరిమితిని రూ.15 లక్షలకు కాకుండా, రూ.12 లక్షల పరిమితికి అంగీకరించింది. అయితే, వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా అందులో కలపాలనే షరతును కేంద్రం విధించింది. దాన్ని పార్లమెంట రీ కమిటీ వ్యతిరేకించడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఆ తర్వాత క్రీమీలేయర్ వార్షిక ఆదాయ పరిమితిని సవరించేది లేదని కేంద్రం కరాకండిగా తేల్చిచెప్పింది.గడిచిన ఎనిమిదేండ్లలో తలసరి ఆదాయం, ద్రవ్యోల్బణం రేటు గణనీయంగా పెరిగింది. ధరలు కూడా దాదాపు 100 శాతానికి పైగా పెరిగాయి. కానీ క్రీమీలేయర్ వార్షిక ఆదాయ పరిమితిని మాత్రం పెంచడం లేదు. దీంతో ఓబీసీ వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారమే 2015–2019 వరకు దాదాపు ఓబీసీ వర్గాలకు చెందినవారు 62 మంది మాత్రమే సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.ఆదాయ పరిమితి అంశం తర్వాత ప్రధానమైనది సామాజిక స్థితిగతులను గుర్తించడం. మరీ ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల కు సంబంధించింది. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు వార్షిక ఆదాయాలు కాకుండా వారి ర్యాంక్, హోదాను పరిగణనలోకి తీసుకొని క్రీమీలేయర్, నాన్ క్రీమీలేయర్ అనేది నిర్ధారించాల్సి ఉంది. కానీ, ఆచరణలో ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ర్యాంకు, హోదాను బట్టి కాకుండా వార్షిక ఆదాయ పరిమితి ఆధారంగానే క్రీమీలేయర్‌ను నిర్ధారిస్తున్నారు. ఉదాహరణకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్‌డబ్ల్యూవో) స్థాయిలో తొలుత నియామకమై, తదుపరి ప్రమోషన్ ద్వారా జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ స్థాయికి చేరుకున్న ఉద్యోగి నెలకు రూ.1,20,000 జీతం పొందుతున్నారు. వార్షిక ఆదాయం రూ.14,40,000 దాటుతుంది. ఈ నేపథ్యంలో సదరు ఉద్యోగి, అత ని పిల్లలను క్రీమీలేయర్‌గా పరిగణిస్తున్నారు. కానీ, వాస్తవం ఏమంటే హెచ్‌డబ్ల్యూవో పోస్ట్ గ్రూప్–3 స్థాయి ఉద్యోగం కాగా, డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనేది గ్రూప్–1 స్థాయి ఉద్యోగం. తొలి నియామకాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నది. ఆ ప్రకా రం నాన్ క్రీమీలేయర్ పరిధిలోకి వస్తారు. కానీ, అందుకు విరుద్ధంగా ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటూ క్రీమీలేయర్‌గా నిర్ధారిస్తున్నారు. వెరసి అనేక మం ది ఓబీసీ ఉద్యోగుల పిల్లలు రిజర్వేషన్ కోటా కు నోచుకోవడం లేదు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై దృష్టిసారించాలి.

## ఔషద మొక్కలు అనేక వ్యాధుల నివారణకు, ఉపశమనాన్ని కలిగిస్తాయి

### ప్రతి ఒక్కరికి ఔషద మొక్కల గురించి అవగహనా కలిగి ఉండాలి

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి**

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడు చర్ల నందు ఎంగ్ ఎర్త్ లీడర్స్, ఏకో క్లబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసిఔషధ




మొక్కల ను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు సిమెంట్ రింగ్ లలో ఈ మొక్కలను అందంగా నాటారు.ఆయన మాట్లాడుతూ.. ఔషధ మొక్కల ఉపయోగాలు విద్యార్థులకు, ఉపాధ్యాయలకు ప్రతి మొక్క గురించి వివరించారు. ఈ మొక్కలు అనేక వ్యాధుల నివారణకు, ఉపశమనానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలోని ఎన్నుకున్న పాఠశాలలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మెంటార్ టీచర్ యాదగిరి, ఉపాధ్యాయ బృందం, సీజీఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గురువులను దైవ సమానులుగా భావిస్తాం.. బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

గురు పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి బిహెచ్ఇఎల్ శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయం పూజారి పిచ్చయ్య పంతులు ను కలిసి సన్మానించిన తదనంతరం దేవాలయంలో స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పూజారి రామకృష్ణమా చార్యులు ను సన్మానించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గురువులను గౌరవించాలని, వారు చూపిన దారులలో నడవాలని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్థకతనిచ్చేది గురువు, గురువులు నేర్పిన విద్యలే మన ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తాయనీ, అందుకే మన సంస్కృతిలో గురువులను దైవ సమానులుగా భావిస్తాం అనీ అన్నారు. గురుపూర్ణిమ జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి గురువులకు 'గురు పూర్ణిమ' శుభాకాంక్షలు తెలిపారు.

## వనపర్తి పాలిటెక్నిక్ రక్షించాలి

### అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

### 22 కోట్ల జీవో ఉన్నా ఎమ్మెల్యే మారినప్పుడే అభివృద్ధి ఆగిపోయిందా?

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**



వనపర్తిలో పాలిటెక్నిక్ కళాశాల పరిస్థితిపై అఖిలపక్ష ఐక్యవేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేలు వేలకోట్ల నిధులు తెస్తున్నారని చెబుతుంటే, నాలుగు సంవత్సరాలుగా ప్రజలు పోరాడి తెచ్చిన 22 కోట్ల జీవో అమలవ్వకపోవడం దారుణమని ఆరోపించారు.మునుపటి ప్రభుత్వ కాలంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఆధ్వర్యంలో మంజూరైన నిధులతో రాజుగారి బంగ్లాలో హాస్టల్ నిర్మాణానికి టెండర్ పూర్తయ్యి పనులు మొదలయ్యే సమయంలో ప్రభుత్వం మారింది. అయితే కొత్త ఎమ్మెల్యే జీవోను మార్చించి పనులు ప్రారంభిస్తానని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు. దీంతో విద్యార్థులు హాస్టల్ లేక బయటి గదుల్లో నివసిస్తున్నారు. వారానికి ఒకసారి ఇంటికి వెళ్తుండటంతో చదువుపై ప్రభావం పడుతోంది.రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్న వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల స్థితి దిగజారుతోందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై గండిపెడుతుందన్నారు. పైగా రూ.60 లక్షలతో బాగుచేసిన హాస్టల్‌ను బీసీ హాస్టల్‌కు అప్పగించడం కూడా అన్యాయమని మండిపడ్డారు."బీసీ హాస్టల్ కోసం కొత్త భవనం కట్టలేరా? పాలిటెక్నిక్‌ను దెబ్బతీయడం ఎందుకు?" అని ప్రశ్నించారు. వెంటనే రాజుగారి బంగ్లాను పాలిటెక్నిక్‌కు అప్పగించి పూర్వవైభవం తీసుకురావాలని, లేకపోతే ప్రజా ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకే పరిమితం చేయాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో వాకింగ్ ఏర్పాటు చేయవద్దని, మైదానాన్ని క్రీడలకే పరిమితం చేయాలని క్రీడాకారులు నల్లగొండ జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్ ఆలీని గురువారం కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి గాను పరిశీలించి మున్సిపల్ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించి వెళ్లిన అనంతరం క్రీడాకారులు అక్కడ ఉన్న అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఉండదని వారు పేర్కొన్నారు. ట్రాక్ ఏర్పాటు వల్ల మైదానం కుంచించుకు పోతుందని, క్రీకెట్, హాకీ, ఫుట్ బాల్ ఆడేందుకు అవకాశం ఉండదని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లకు వినతి పత్రాలు సమర్పిస్తామని వారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్వీ శ్రీను, అతీఫ్, హాజీ, రవి, ఆరిఫ్, సైదులు, వెంకన్న, ఇర్ఫాన్ లున్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా మియాపూర్ సాయి బాబా ఆలయం లో ఘనంగా వేడుకలు...

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

. గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా మియాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ వచ్చి తీర్థప్రసాదాలు తీసుకోని రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, బల్లింగ్ యాదగిరి గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, రాగిర్ శ్రీకాంత్ ,వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్,అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రాచమల్ల కరణ్ గౌడ్,రాచమల్ల సతీష్ గౌడ్, కూన సత్యం గౌడ్,బందరు గోపాల్ ముధిరాజ్,తాండ్ర వెంకటేష్ గౌడ్,తాండ్ర రాజు గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, చేగూరి హనుమంత్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, చేగూరి సాయి గౌడ్, చేగూరి కిరణ్ గౌడ్, చేగూరి క్రాంతి గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,కందికొండ శ్రీనివాస గౌడ్,రామకృష్ణ గౌడ్, తాండ్ర సాయి గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, తిరుపతి,మన్నె విజయ్ ముధిరాజ్, మన్నె



నరేందర్ ముధిరాజ్, మన్నె కుమార్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, బండారు చిరంజీవి ముధిరాజ్, బండారు అనిల్ ముధిరాజ్,బాబు గౌడ్, ప్రకాష్ గౌడ్, నాని గౌడ్, తధితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## సిరీస్ పట్టేసింది

### చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

### ఇంగ్లాండ్?పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

**అక్షిత ప్రతినిధి :**

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్?లో మరో మ్యాచ్? మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్?లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్ఇండియా కమ్?బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్?పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

# సారాతో సందడి చేసిన శుభమన్



**అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా ఫ్రెండ్స్?తో కనిపించింది. శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.









# కో ఆపరేటివ్ బ్యాంకుల హవా..!

## రూ.2.9లక్షల కోట్లకు చేరిన పోర్ట్‌ఫోలియో బ్యాలెన్స్..!

**అక్షిత ప్రతినిధి :**

దేశంలోని అర్బన్ కో- ఆపరేటివ్ బ్యాంకుల మొత్తం పోర్ట్‌ఫోలియో బ్యాలెన్స్ మార్చి 2025 నాటికి రూ.2.9 లక్షల కోట్లకు చేరుకుంది. మార్చి 2020తో పోలిస్తే గత ఐదేళ్లలో 1.8 రెట్లు పెరిగింది. ఈ సమాచారం నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అండ్ ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ) నివేదిక పేర్కొంది. బ్యాలెన్స్ పోర్ట్‌ఫోలియో పెరగడానికి ప్రధాన కారణం అనేక ఉత్పత్తి వర్గాల్లో రెండంకెల వృద్ధి అలాగే రుణాలకు డిమాండ్ పెరగడం, విస్తృత మార్కెట్లకు ప్రాప్యత అని పేర్కొంది. దేశంలో డిజిటలైజేషన్ కారణంగా ఈ బ్యాంకుల పనితీరులో సైతం మార్పులు వచ్చాయి. సాంకేతికత ఆధారిత మార్పుల కారణంగా కొత్త కస్టమర్స్ సైతం బ్యాంకుల్లో చేరుతున్నారు.నివేదిక ప్రకారం.. భారత్‌లోని 1,472 అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ బ్యాంకులు ముఖ్యంగా చిన్న పట్టణాలు, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో విస్తృత సేవలు అందిస్తున్నాయి. 2030 వరకు బ్యాంకింగ్ రంగం ప్రతి సంవత్సరం 11.5 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా.

ఈ పరిస్థితుల్లో భారతదేశ సమగ్ర అభివృద్ధి లక్ష్యాల్లో పట్టణ సహకార బ్యాంకులు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై లోతైన పట్టు, బలమైన సంబంధాలతో ఈ బ్యాంకులను రుణగ్రహీతలకు అధికారిక రుణాన్ని అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నివేదిక చెబుతున్నది. నివేదిక ప్రకారం, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు దాదాపు 9 కోట్ల మంది భారతీయులకు తమ సేవలను అందిస్తున్నాయి.భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే వేగంలో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు కూడా ఇందులో ముఖ్యమైన భూమికను పోషించనున్నాయి. స్వయం ఉపాధి పొందుతున్న యువత, మహిళా నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు, అసంఘటిత రంగ కార్మికులు, తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే ప్రతి భారతీయుడికి సాధికారత కల్పించడంలో సహకార బ్యాంకులు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం.. పట్టణ సహకార బ్యాంకుల వార్షిక రుణ పంపిణీ వృద్ధి రేటు మార్చి 2025 నాటికి 7.4 శాతానికి చేరుకుంది. షెడ్యూల్డ్ అండ్ నాన్-షెడ్యూల్డ్ పట్టణ సహకార బ్యాంకులు రుణ కార్యకలాపాలను పెంచడంలో పాత్ర పోషిస్తున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## వేదాంత.. అప్పుల కుప్ప

### అమెరికా షార్ట్ సెల్లర్ వైస్రాయ్ రిసెర్చ్ ఆరోపణ

### ఖండించిన వేదాంత గ్రూప్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బిలియనీర్ అనిల్ అగర్వాల్ నేతృత్వంలో బ్రిటన్ కేంద్రంగా నడుస్తున్న సంస్థ వేదాంత రిసోర్సెస్.. ఓ పరాన్న జీవి అని, దాని భారతీయ అనుబంధ సంస్థ వేదాంత లిమిటెడ్‌ను అది కొద్దికొద్దిగా నాశనం చేస్తుందని అమెరికా షార్ట్ సెల్లర్ వైస్రాయ్ రిసెర్చ్ బుధవారం తీవ్ర ఆరోపణలు చేసింది. దేశీయ గనుల రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న వేదాంత లిమిటెడ్‌కు మాతృ సంస్థగా ఉన్నటువంటి వేదాంత రిసోర్సెస్ రుణాలపై వైస్రాయ్ రిసెర్చ్ షార్ట్ పొజిషన్ తీసుకున్నది.ఈ క్రమంలోనే వేదాంత రిసోర్సెస్.. మితిమీరిన అప్పులు, దొంగ సొమ్ముపై నిర్మించినదని, దాని లెక్కలన్నీ తప్పుల తడకలేనంటూ వైస్రాయ్ రిసెర్చ్ విరుచుకుపడింది. అయితే ఇదంతా అసత్య ప్రచారమని, ఇందులో ఎంతమాత్రం నిజం లేదంటూ ఈ ఆరోపణల్ని వేదాంత గ్రూప్ ఖండించింది. కాగా, వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్‌కు సొంతంగా చేయదగిన చెప్పుకోదగ్గ కార్యకలాపాలేవీ లేవని, భారత్‌లోని వేదాంత లిమిటెడ్‌పైనే ఆధారపడి నెట్టుకొస్తున్నదని వైస్రాయ్ రిసెర్చ్ అంటున్నది.ఈ క్రమంలోనే గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో వేదాంత నుంచి రూ.75,800 కోట్లను, హిందుస్థాన్ జింక్ నుంచి రూ.57,300 కోట్ల డివిడెండ్ రూపంలో వేదాంత రిసోర్సెస్ తీసుకున్నదని చెప్పింది. అలాగే తీసుకున్న అప్పులకుగాను ఏటా వేదాంత రిసోర్సెస్ చెల్లించే వడ్డీలు 200 మిలియన్ డాలర్ల చొప్పున పెరుగుతూపోతున్నాయని, గతేడాది మొత్తం వడ్డీ చెల్లింపులు 835 మిలియన్ డాలర్లకు చేరాయన్నది.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలు తీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, తెలంగాణ ఐపాస్, జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వృత్తిదారులకు మద్దతుగా రూపొందించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలు, దాని క్రింద లబ్ధిదారులకు శిక్షణ, ఆర్థిక సహాయం, టూల్ కిట్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1922 దరఖాస్తులు రాగా 257 మంజూరు చేయడం జరిగిందని, అందులో 182 దరఖాస్తులను బ్యాంకు లకు పంపించగా 78 మందికి మొత్తం 76 లక్షల 50 వేల రూపాయలను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు.. మంజూరైన లబ్దిదారులు యూనిట్ల ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టీజీఐపాస్ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్) క్రింద పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో ఉద్యోగావకాశాలు పెరగాలంటే పరిశ్రమల అభివృద్ధి తప్పనిసరని, టీజీఐపాస్ ద్వారా పెట్టుబడిదారులకు ప్రోత్సాహం అందిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా అనుమతులు వేగవంతంగా మంజూరు చేయాలని అన్నారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమీక్షలో భాగంగా తెలంగాణ ఐ పాస్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 11 పరిశ్రమలకు 31 దరకాస్తులు రాగా, 20 అనుమతులు మంజూరు చేయగా మిగతావి పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. టీ ప్రైడ్ పథకం లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ యూనిట్లగాను 19 యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి రమేష్, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి , లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని పలు వార్డులలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్క అర్హునికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ, మండల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కొమ్ము రవి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, పిఎసిఎస్ ఛైర్మెన్ మెరుగు కృష్ణ, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, సీనియర్ నాయకులు మంచాల చిరంజీవులు, ఆడెపు చెంద్రయ్య, వంగ జయ, మాజీ కౌన్సిలర్లు తుమ్మలపల్లి లీలా సంజీవులు, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, నామినేటెడ్ డైరెక్టర్లు పాల లక్ష్మీ నారాయణ, తడక లింగం, నాగరాజు, వెలుగుల దుర్గయ్య, సన్నీ, రాము గౌడ్, ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు ఇందిరా మహిళా శక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని వినియోగించుకోవాలి....

**కొండపాక/ కుకునూరుపల్లి అక్షిత ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలంలోని కుకునూరుపల్లి గ్రామంలో గురువారం గ్రామ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా కుకునూరుపల్లి ఎంపీడీవో రాంప్రసాద్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సంబంధించిన అన్ని అంశాలలో ముందుండాలని అలాగే ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను వి,వో,ఏ,లు సంఘ సభ్యులకు తెలియజేయాలని కోరారుసిసి లింగం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి" ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా మహిళలకు ప్రత్యేకంగా ప్రమాద బీమా కింద పది లక్షలు అలాగేలోన్ బీమా కింద రెండు లక్షలు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అన్నారు ఇలాంటి ఇన్సూరెన్స్ కు మహిళలు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించవలసిన అవసరం లేదు వయస్సు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఈ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అలాగే మహిళలు ఆర్థిక చేయూతను అందించుటకు బ్యాంకుల ద్వారా మండల సమైక్యల ద్వారా మరియు గ్రామ సంఘాల ద్వారా లోన్స్ ఇవ్వడం జరుగుతుంది ఇట్టి లోన్లను ఐ ,జి ,ఏ ,కింద ఇన్కమ్ జనరేటర్ యాక్టివిటీ ఏర్పాటు చేసుకొని ఆదాయం వచ్చే వైపు



బిజినెస్ పరంగా ముందుకు వెళ్లాలని అదేవిధంగా "ఎంటర్ప్రైజెస్ "క్రింద తీసుకునేటువంటి లోన్లకు వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా ఆర్థిక స్వలంబన సాధించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వి,వో,ఏ,లు,, స్వయం సహాయక సంఘ లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

## బిజెపి మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు.

**మంగపేట అక్షిత న్యూస్:**

గురువారం మంగపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీస్ నందు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో మండల అధ్యక్షులు రావుల జానకిరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగబోయే స్థానిక ఎలక్షన్లలో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గల్లి నుండి ఢిల్లీ దాకా బడుగు బలహీన వర్గాల కొరకు చేపడుతున్న సంక్షేమ పథకాలను



అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ఉండటం ప్రజలు గడిచిన బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టినందుకు నెరవేరని పథకాలను ఇస్తామని వాగ్దానాలు చేసి అమాయక ప్రజలను మభ్యపెట్టి మునిగిపోయే నావ (పడవ) అనే విధంగా కాలం గడుపుతూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నందున బిజెపిని ఈసారి అధిక మెజారిటీతో స్థానిక ఎలక్షన్లో సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు యర్రంగారి వీరన్ కుమార్, జిల్లా కౌన్సిల్ నెంబర్ చల్లారామ్ కి, మండల ప్రధాన కార్యదర్శిలు బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, మద్దిని కృష్ణమూర్తి, బూర సుధాకర్, రామ గాని నరేందర్, గుండారపు రోహిత్ కుమార్, బట్ట సతీష్, సుంకోజ్ ప్రశాంత్, మీనుగు తిరుపతి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వన మహోత్సవం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి జిల్లా కలెక్టర్ హనుమత రావు ముఖ్యఅతిథిగా హాజరై అయిల్ ఫామ్ మొక్కలును నాటారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ ఉద్యాన పట్టు పరిశ్రమ, తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...రైతులు లాభసాటి వ్యవసాయం కోసం అయిల ఫామ్ సాగుచేయలన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అగ్రికల్చర్ మినిష్టర్ తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో రైతులను ప్రోత్సహిస్తున్నారు అన్నారు ఐదు సంవత్సరాల తర్వాత ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం రైతులకు అందుతుందని అన్నారు.. సంప్రదాయ పంటలే కాకుండా ఇతర పంటలను కూడా రైతులకు పరిచయం చేసి పండించే విధంగా చూడాలన్నారు.

# పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## - డిప్యూటీ తహసిల్దార్ కు జర్నలిస్టుల వినతి

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**



ఆలేరు కేంద్రంలోని పాత్రికేయులకు ఇండ్ల పట్టాలు, ఇచ్చినప్పటికిని ఇండ్ల స్థలాలు చూపిం చడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ కుర్షిత్ పాషా, కొరుటూరి ఉపేందర్ లు అన్నారు. గురువారం ఆలేరు రహదారి బంగ్లాలో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను నిర్మింపజేసి ఇవ్వాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి సారించి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. జర్నలిస్టులపై రోజురోజుకు జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని దాడి చేసిన వారిపై చట్ట పకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నాయకులు తోట మల్లయ్య, ముల్లెక్కల రవికుమార్,వంగరి శివకుమార్,చింతకింది వెంకటేష్, మహమ్మద్ జహంగీర్,సిరిగిరి స్వామి మంచన మల్లేశం, బోడ నరేష్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు

**రామన్నపేట యువజన కాంగ్రెస్ మండలధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



యువజన కాంగ్రెస్ ద్వారా పార్టీకి చురుకుగా సేవలందించి, ప్రస్తుతం వయోపరిమితి కారణంగా ఆ సంస్థలకు అనర్హులైన యువ నాయకులకు జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో, మండల, గ్రామ, మున్సిపాలిటీ మరియు వార్డు స్థాయిల్లో గల పార్టీ పదవులలో అవకాశం కల్పించాలి అనే ఉద్దేశంతో టిపిసిసి అధ్యక్షులు, తెలంగాణ శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇంచార్జిలకు, జిల్లా అధ్యక్షులకు మరియు ఇతర సంబంధిత నేతలకు సర్క్యులర్ ను జారీ చేసినందుకు రామన్నపేట యువజన కాంగ్రెస్ మండలధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిర్ణయం పార్టీ నిర్మాణంలో యువతకు అవకాశం కల్పించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. కావున యువ కాంగ్రెస్ నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీని కోసం మీ జిల్లాకి వచ్చిన ఇంచార్జిలకి, సంబంధిత నేతలకు మీరు అప్లికేషన్లు పెట్టుకోవాలి అని యువనాయకులను సూచించారు.

# ఓపెన్ ఇంటర్లో ప్రవేశాలకు నేడు చివరి గడువు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు పొందేందుకు ఈనెల 11 చివర గడువు అని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశాలను పొందాలని ఆయన సూచించారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉంటుందని అన్ని రకాల పోటీ పరీక్షలు ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్ చెల్లుబాటవుతుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని సన్నాహక సమావేశాల్లో భాగంగా, గురువారం చేర్యాల మండలం లోని కడవేరుగు క్లస్టర్ ఇంచార్జిగా చేర్యాల పట్టణ మాజీ ఉప సర్పంచ్ మంచాల కొండయ్య, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ , చేర్యాల పట్టణఅధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు సన్నా సమావేశాల్లో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో సర్పంచ్ , ఎంపీటీసీల బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థులను గెలిపించి, గులాబీ జెండాను ఎగురవేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలు కాంగ్రెస్కు గుణపాఠం చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని మనం ప్రజల్లో చర్చించి ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ సమావేశాలలో మాజీ సర్పంచ్ కొమ్ముల స్వప్న మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం సిద్ధి లింగం , యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, నర్రా ఐలయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో జర్నలిస్టులకు హెల్త్ వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

## - ఎంపీ చామలకు వినతి పత్రం అందజేసిన

## టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**



యాదాద్రి భువనగిరి జిల్లాబీబీనగర్ మండల కేంద్రంలో ఉన్నా ఎయిమ్స్ హాస్పటల్లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం హెల్త్ వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి హాస్పిటల్ లో జర్నలిస్ట్ లకు హెల్త్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. టీజేయు అధ్యక్షుడు షానుర్ బాబా,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు గురువారం దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా రైతన్నల సంక్షేమం కోసం 9 రోజుల్లో 9 వేల కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం మరింత ప్రోత్సాహాన్నిస్తుంది అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14 న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు,మాజీ కో ఆప్షన్ సభ్యులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధికారులు, లల్దిదారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# జబర్దస్త్‌లోకి మళ్లీ నాగబాబు.. 12 ఏళ్ల తర్వాత గ్రాండ్ రీ-ఎంట్రీ

బుల్లితెర కామెడీ షో జబర్ధస్త్ కార్యక్రమం ప్రేక్షకులకి ఎంత వినోదం పంచుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికీ ఈ షో సక్సెస్ ఫుల్‌గానే నడుస్తుంది. అయితే అప్పట్లో ఈ షోకి నాగబాబు, రోజా జడ్జ్‌లుగా ఉన్న విషయం తెలిసిందే. మెగా బ్రదర్ నాగబాబు జబర్దస్త్ షో నుంచి తప్పుకుని చాలా కాలమే అయింది. ఆయనతో పాటు రోజా కూడా వెళ్లిపోయిన తర్వాత, జబర్దస్త్‌కి పర్మనెంట్ జడ్జిలులేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మేనేజ్‌మెంట్ తాత్కాలికంగా మనో, ఖుష్బూ లాంటి సెలబ్రిటీలను జడ్జిలుగా పెట్టి షోను నడిపిస్తున్నారు. దీంతో షో పాపులారిటీ కొంత మేర తగ్గిపోయిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. జబర్దస్త్ టీమ్‌తో నాగబాబుకి విభేదాలు రాగా, ఆయన మరో ఛానెల్‌కి వెళ్లి కొత్తగా కామెడీ షో ప్రారంభించినా, అది ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అయితే ఇప్పుడు మళ్లీ ఆయన అదే జబర్దస్త్ వేదికపై గ్రాండ్ రీ ఎంట్రీ ఇస్తున్నారు. జబర్దస్త్ షో ప్రారంభమైన 12 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, మల్లెమాల ఎంటర్టైన్మెంట్స్ ఓ స్పెషల్ సెలబ్రేషన్ ప్లాన్ చేసింది. దీనికోసం రిలీజ్ చేసిన ప్రోమో ఇప్పటికే వైరల్ అవుతోంది. ఈ ప్రత్యేక ఎపిసోడ్‌లో చమ్మక్ చంద్ర, అదిరే అభి లాంటి ప్రముఖ కమెడియన్లు హాజరై సందడి చేయనున్నారు. హైపర్ ఆది, అనసూయలతో పాటు మిగతా పాపులర్ ఆర్టిస్టులు కూడా రచ్చ రచ్చ చేస్తున్నారు.





## మాస్ అవతార్ 'బ్యాడాస్'

టిల్లు పాత్ర సిద్ధు జొన్నలగడ్డకు యూత్‌లో మంచి క్రేజ్‌ని తీసుకొచ్చింది. 'డీజే టిల్లు' 'టిల్లు స్క్వేర్' చిత్రాలు భారీ హిట్స్‌గా నిలిచాయి. సిద్ధు జొన్నలగడ్డతో ఈ రెండు చిత్రాలను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా ఆయనతో 'బ్యాడాస్' పేరుతో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టింది. రవికాంత్ పేరేపు దర్శకత్వం వహిస్తారు. బుధవారం టైటిల్‌ను రివీల్ చేయడంతో పాటు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. 'ఇఫ్ మిడిల్ ఫింగర్ వాజ్ ఏ మ్యాన్' అనే బోల్డ్ స్టేట్‌మెంట్‌తో పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ మునుపెన్నడూ చూడని మాస్ అవతారంలో కనిపిస్తారని, పరిణితితో కూడిన పాత్ర ఇదని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సమర్పణ: శ్రీకర స్టూడియోస్, రచన: రవికాంత్ పేరేపు, సిద్ధు జొన్నలగడ్డ, దర్శకత్వం: రవికాంత్ పేరేపు.



## సుహాస్ సినీ ప్రయాణం స్ఫూర్తిదాయకం

'ప్రతి ఒక్కరి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్య ముఖ్య పాత్రలు పోషిస్తారు. వారి అనుబంధం తాలూకు భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ ఈ సినిమా అందరికి కనెక్ట్ అవుతుంది' అన్నారు సుహాస్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ భామ అయ్యో రామ' ఈ నెల 11న విడుదలకానుంది. రామ్ గోధల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి హరీష్ నల్ల నిర్మాత. బుధవారం జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు హీరో మంచు మనోజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..సుహాస్ తనకు సోదరుడిలాంటివాడని, యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన ఆయన ప్రయాణం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఈ సినిమా తనకొక జీవితకాల జ్ఞాపకమని, ఇందులో అతిథి పాత్రల్ని పోషించిన దర్శకులు హరీశ్‌శంకర్, మారుతిలు ఎంతో సహకారం అందించారని దర్శకుడు రామ్ గోధల పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ప్రతిభావంతులైన సాంకేతిక బృందం పనిచేశారని, సుహాస్ పర్‌ఫార్మెన్స్ మరోస్థాయిలో ఉంటుందని నిర్మాత హరీష్ నల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## రాజాసాబ్‌తో ఆటపాట

అగ్ర కథానాయికలు ఐటెంసాంగ్స్‌లో నర్తించే ట్రెండ్ చాలా కాలం క్రితమై మొదలై ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలువురు నాయికలు ప్రత్యేకగీతాల్లో మెరిశారు. వారిలో మిల్కీబ్యూటీ తమన్నా ముందు వరుసలో ఉంటుందని చెప్పొచ్చు. ఇప్పటికే ఈ భామ చాలా సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. జైలర్‌లో 'కావాలయ్యా', హిందీ 'స్త్రీ-2' చిత్రంలో 'ఆజ్ కీ రాత్..' ఐటెంసాంగ్స్ ఈ మధ్య బాగా పాపులర్ అయ్యాయి. తాజాగా ఈ భామ మరోమారు స్పెషల్‌సాంగ్‌కు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజాసాబ్'లో తమన్నా ప్రత్యేకగీతంలో ఆడిపాడనుందని సమాచారం. ఇందుకోసం సంగీత దర్శకుడు తమన్ హుషారైన బీట్‌తో ట్యూన్ సిద్ధం చేస్తున్నారని అంటున్నారు. 'ది రాజాసాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది.






## ముచ్చటగా మూడోసారి

అగ్ర కథానాయిక రష్మిక మందన్న కెరీర్‌లో 'పుష్ప' సిరీస్ చిత్రాలు చాలా ప్రత్యేకం. శ్రీవల్లి పాత్ర ఆమెకు దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులకు ఆ క్యారెక్టర్ బాగా రీచ్ అయింది. కథానాయకుడు పుష్పరాజ్‌తో సమానంగా శ్రీవల్లి పాత్ర పాపులర్ అయిందనడం అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో ఈ సూపర్‌హిట్ కాంబో మరోసారి రిపీట్ కాబోతున్నదని సమాచారం. అల్లు అర్జున్‌తో రష్మిక మందన్న ముచ్చటగా మూడోసారి జోడీకట్టబోతున్నదని ప్రచారం జరుగుతున్నది. వివరాల్లోకి వెళితే..అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో భారీ పాన్ వరల్డ్ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ కథాంశమిదని సమాచారం. భారీ వ్యయంతో సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక మందన్నను కథానాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. 'పుష్ప' సిరీస్ చిత్రాలతో బన్నీ, రష్మిక మందన్న హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకోవడంతో..అదే సెంటిమెంట్‌ను కొనసాగించాలన్నది మేకర్స్ ఆలోచనగా చెబుతున్నారు. ప్రస్తుతం ఈ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది.



## తెలంగాణ 'రాజుగాని సవాల్'

స్వీయ నిర్మాణ దర్శకత్వంలో లెలిజాల రవీందర్ హీరోగా నటిస్తున్న 'రాజుగాని సవాల్' చిత్రం ఆగస్ట్ 8న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ఈ చిత్ర టీజర్‌ను అగ్ర నటుడు జగపతిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత లెలిజాల రవీందర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నేపథ్యంలో జరిగే కథ ఇదని, తెలంగాణలోని కుటుంబ బంధాలు, స్నేహం తాలూకు గొప్పతనాన్ని ఆవిష్కరిస్తుందని, వినోదంతో పాటు హృదయాన్ని కట్టిపడేసే భావోద్వేగాలుంటాయని తెలిపారు. ఈ సినిమాలో హైదరాబాద్ లోకల్ కల్చర్‌ను అద్భుతంగా చూపించారని కథానాయిక రితికా చక్రవర్తి తెలిపింది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు మనసుకు హత్తుకునే సెంటిమెంట్ ఉంటుందని నిర్మాత తరుణిక పేర్కొన్నారు.

## వాకింగ్ ట్రాక్ స్థల పరిశీలన





**మిర్యాలగూడ, జూలై 10 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి స్థలాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. గత కొన్నేళ్ల క్రితం ట్రాక్ కోటి రూపాయల వ్యయంతో నిర్మించాలని మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం ఆమోదించారు. అయితే పనులు చేపట్టడంలో కాలయాపన జరిగింది. దీంతో పరిశీలించి జిల్లా కలెక్టర్ పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అక్బర్ ఆలీ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గురు పౌర్ణమి వేడుకలను మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయంలోని శ్రీ నాగసాయి విగ్రహానికి, దత్తాత్రేయ విగ్రహానికిపంచామృతములతో అభిషేకములు జరిపారు. అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ షిరిడి సాయి పల్లకి ఉత్సవం జరిపారు. మధ్యాహ్న హారతి అనంతరం ఐదువేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్ , కోశాధికారి మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, శ్రీనివాస్ బాబు, జానకి రాముడు అంజిబాబు విక్రమ్ రవి కిరణ్ పద్మ శారద అరుణ కళ్యాణి భవాని, సుకన్య పాల్గొన్నారు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేటలో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాలలో గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జ్ఞానాన్ని బోధిస్తారు. విజయం వైపు నడిపిస్తారు గురువులను గౌరవించాలి, గురువులను ప్రేమించాలి, అప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారు.సమాజంలో కీర్తించబడతారు.గురు పౌర్ణమి సందర్భంగా గురువులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, పద్మశెట్టి కోటేశ్వరరావు, పట్టణ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షులు పెండ్యాల పద్మ, గౌరు దయాకర్, గంధం సైదులు, ఎలుగబెల్లి నాగరాజు, పదయ్య, మాలావత్ రవీందర్ నాయక్, పాప రావు, బిజెపి నాయకులు చిలుకూరి శ్యామ్, సాంబశివరావు, మురళిచారి, రాజ్ కుమార్ ఉన్నారు.

# అరుదైన చికిత్సతో రోగికి ప్రాణం

## యశోద వైద్యుల ప్రతిభ




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రాణాపాయ స్థితిలో రోగి ప్రాణాలను యశోద హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ కు చెందిన రక్త నాళాల సమస్యల వైద్యబృందం అత్యంత క్లిష్టతరమైన ఓ కేసులో అనూహ్యామైన విజయాన్ని సాధించి ఓ నూతన అధ్యాయాన్ని సృష్టించారని యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని మనోహర హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన గౌరు అరుణ, 57 సంవత్సరాల మహిళ కుడి భుజంలో తీవ్రమైన నొప్పితో, వాపుతో యశోదా మలక్ పేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యవసర వైద్య చికిత్సా విభాగానికి వచ్చారని తెలిపారు. 23 గంటల వ్యవధిలోనే నిపుణులైన యశోదా హాస్పిటల్ మలక్ పేట వైద్య బృందం స్కానింగ్ చేసి ఆణెకు కుడి సబ్ క్లావియెన్ ఆర్టరీకి ప్సెడొనేరీజం. రూప్చర్. ఉన్నట్లు నిర్ధారించారు. వెంటనే సరైన చికిత్స అందించకపోతే ఆమె ప్రాణాలకే ప్రమాదం. వేగంగా స్పందించిన డా. రంజిత్ కుమార్ ఆనందసు, వాస్క్యులర్ మరియు ఎండోవాస్క్యులర్ సర్జన్ నేతృత్వంలోని వైద్య బృందం ఫెమోరల్ ఆర్టరీ ద్వారా లోకల్అ.నేస్తేసినా.తో రైట్. సుబ్క్లావినం. ఆర్టరీ.కి శస్త్ర చికిత్స జరిపి స్టెంట్ వేశారు. రక్తనాళంలో రూపుత్రైని సమర్ధంగా మూసివేసి సరిదిద్దారు. దీనివల్ల రోగికి సాధారణ రక్త ప్రసరణ తిరిగి మొదలయ్యింది. ఈ రోగికి ఉన్న రహేమాటయిడ్. అర్ధరిటీస్. సమస్య కూడా ప్రమాదకరంగా పరిణమించే ప్రమాదం ఉన్నందున, జనరల్ ఫిజీషియెన్ డా. రంగ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దానికి కూడా చికిత్స మొదలుపెట్టారు. అత్యాధునిక వైద్య నిపుణులు వైద్య బృందాల సమన్వయంలో అతి తక్కువ కాలంలోనే రోగి పరిస్థితి చక్కబడిందని తెలిపారు. అనేక వైద్య శాఖల నిపుణుల సహకారంతో పోషకాహార చికిత్సలు, శరీర ద్రవ సంతులనం తదితర విభాగాలకు చెందిన సమర్ధులైన వైద్య బృందాల సమర్ధమైన చికిత్స ద్వారా అత్యవసర పరిస్థితిలో హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రి అత్యవసర చికిత్సా విభాగానికి వచ్చిన 72 గంటల వ్యవధిలోనే రోగిపూర్తిగా కోలుకుని, ఆరోగ్యాన్ని పుంజుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యిందన్నారు. ఈ విజయం మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందాల అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలకు, ఆసుపత్రిలో అందించే అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన సేవలకు ఓ తార్కాణం అన్నారు. డైగ్నోసిస్. నుండి ఇమగెంగ్., ఇంటర్ధిసిప్లైనరీ. కేర్. వరకు ప్రతి దశలోనూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందాల అంకిత భావం, సేవా భావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యాలు అత్యవసర వైద్య సేవల విభాగానికి వచ్చిన ప్రతి కేసులోనూ ప్రస్ఫుటంగా తేటతెల్లమవుతున్నాయని తెలిపారు. మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో దేశంలోకెల్లా అత్యున్నతమైన ప్రమాణాలతో కూడిన ఆధునిక వైద్య సాంకేతికతతో, అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే నిపుణుల బృందం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలి

## కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

శిశు గృహలోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ సమీపంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో ఉన్న కొత్త భవనాన్ని, శిశు గృహ, డైట్ కాలేజీలో నిర్మాణంలో ఉన్న కొత్త భవనం నిర్మాణమును ఎగ్జిబిషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ భవనాన్ని పరిశీలించి భవనం నిర్మాణం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.



చిల్డ్రన్ హోమ్ భవనంను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శిశు గృహను సందర్శించారు. శిశు గృహలో మెనూ ప్రకారం ఆహారం లేక పోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శిశు గృహ లోని పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనిశిశు గృహ లోని శిశువులు, బాలల సంరక్షణలో విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారధని అన్నారు.మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు.చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిశుగృహలోని ప్రత్యేక అవసరాలు అందిస్తున్నట్లు వివరించారు. ఫిజియోథెరఫి సేవలు అందిస్తున్నారా. ఫిజియోథెరఫి సేవలు అందిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు.చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో పెరిగేందుకు పార్కును పరిశీలించి ప్రతిరోజు పిల్లల్ని పార్క్ లో ఆడించాలని తెలిపారు. పిల్లలకు ఉపయోగపడే ఆటలు ఆడించాలని అన్నారు ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డైట్ కాలేజీలో నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల ప్రగతి తెలుసుకున్నారు.డైట్ కళాశాల విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఒక రోజు ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా మహిళా, శిశు,వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి సంబరాలు

**కొండపాక/ కుకునూరుపల్లి మండల్ అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలంలోని మాత్ పల్లి గ్రామంలో గురువారం గ్రామైక్య సంగం అధ్యక్షురాలు మర్కుక్ పద్మ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి "ఇందిరా మహిళ శక్తి "సంబరాలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి మహిళలు అక్షరాస్యులు అయినప్పుడే కుటుంబము గ్రామము అభివృద్ధి చెందుతుందని మన ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో చెత్తాచెదారము మురికి గుంటలు దోమ ఈగలు లేకుండా పరిశుభ్రత పాటించాలని ఇంటి ఆవరణలో స్థలము ఉన్నట్లయితే మొక్కలు నాటాలని పెరటి జాగా ఉన్నట్లయితే కూరగాయలు పెంచాలని వారు కోరారు అలాగే ఈ సమావేశంలో క్లస్టర్ సిసి కే .యాకూబ్ మాట్లాడుతూ "ఇందిరా మహిళా శక్తి "సంబరాల్లో భాగంగా గ్రామాలలో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సంఘం సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాము ఇందులో భాగంగా మహిళలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఏ ఒక్క మహిళ ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లించకుండా "ప్రమాద బీమా "ద్వారా యాక్సిడెంట్ కింద మరణించిన మహిళకు 10 లక్షల రూపాయలు మరియు "లోను బీమా" కింద సాధారణ మరణానికి మహిళకు 2 లక్షల వరకు లోన్ బీమా తెలంగాణ ప్రభుత్వము అందిస్తుందన్నారు అదేవిధంగా వడ్డీ లేని రుణాల కింద గ్రామంలోని 16 మహిళా స్వయం సాయక సంఘాలకు మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందుటకు మూడు లక్షల 84 వేల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు అయ్యాయి "ఎంటర్ప్రైజెస్" కింద మరియు "పిఎం ఎఫ్ఎం ఈ "స్కీం కింద ఒక లక్ష రూపాయల యూనిట్ కు 35 శాతం కేంద్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీ అందజేయనున్నారు ఆర్థికంగా మహిళలు అభివృద్ధి



చెందుటకు ప్రభుత్వాలు చేయూత అందిస్తుందన్నారు మరియు 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు వయసు కలిగిన ""కిశోర బాలికలను "సర్వే చేసి సంఘంలో లేని వారిని సంఘంలో చేర్పించడం గ్రామంలోని" మహిళ వృద్ధులను "సర్వే చేసి వృద్ధులను గుర్తించి వారిని కూడా సంఘాలుగా ఏర్పాటు చేసుకోవడం మరియు గ్రామాలలో ఉన్నటువంటి యువతి యువకులు ఉన్నటువంటి వారిని పెడదోవ పట్టకుండా సక్రమమైన మార్గంలో నడుచుటకు వారి నుండి "సెల్ ఫోన్ "దూరం చేయుటకు" మాదకద్రవ్యాలు" వాడకుండా తల్లిదండ్రులు చూడడము పూర్తిగా తల్లిదండ్రుల బాధ్యత, మహిళలను హెల్త్ క్యాంపు" ద్వారా చెకప్ చేయించుట, వికలాంగులు అర్హత ఉండి సర్టిఫికెట్ లేని వాళ్లను "సదరం" క్యాంపులకు పంపించుట మొదలగు విషయాలను అవగాహన కల్పించారు ఈ సమావేశంలో వివో అధ్యక్ష కార్యదర్శులను, గ్రామ కార్యదర్శిని, మహిళా సంఘాల లీడర్లను, వి వో ఏ లను గ్రామ సంఘం వారు ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో లీడర్లు, గ్రూపుసభ్యులు వి.వో.ఏ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయండి



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి మాట్లాడుతూ..ఈనెల 14న తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని సీఎం సభకు పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మాజీ జడ్పిటిసి కొమ్ము సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, గుండిగ జోసెఫ్, బాలెంల సాగర్, చిత్తలూరు సోమయ్య, మంటి పల్లి గంగయ్య, మందుల సోమన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

**తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు– తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు– జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 11 జూలై 2025 పేజీలు : 8

## మహాసభ కరపత్రం విడుదల



వార్త 8లో

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

## బిఎల్ఓల పాత్ర కీలకం
## కలెక్టర్ ఇలా త్రిపాఠి




పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల (బిఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా , 88- మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.

వార్త 2లో



## గురు పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ

వార్త 8లో



## ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

వార్త 8లో

## ప్రజా కళలు ప్రజల పక్షాన నిలిచే పోరాట ఆయుధాలు

వార్త 8లో

నవతెలంగాణ
సంపాదకులు రాంపల్లి రమేష్
ఆగస్టు 20 21 22 తేదీల్లో
రామన్నపేట లో జరిగే జిల్లా
జానపద సాంస్కృతి ఉత్సవాలను
జయప్రదం చేయండి
ప్రజానాట్యమండలి
రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహా




# నల్గొండను టిబి రహిత జిల్లాగా చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




వార్త 2లో



## పాఠశాలకు టివి బహుకరణ

వార్త 8లో

# పారదర్శకంగా ఓటర్ల జాబితా



## బిఎల్‌ఓల పాత్ర కీలకం కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల (బిఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా , 88- మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. తప్పులు లేని, పారదర్శక ఓటరు జాబితా తయారీలో బిఎల్ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓటరూ జాబితా ముఖ్యమని, అర్హులుమాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఎన్నికల్లో ఓటరు జాబితా కీలకమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బిఎల్ ఓ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవస రమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత, మాస్టర్ ట్రైనర్లు, తదిత రులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు .



# వంశీచంద్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఏఐసీసీ కార్యదర్శి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమితులై తొలిసారి ఖమ్మం వచ్చిన వంశీచంద్ రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కలిసిన మండవ సుమంత్ రెడ్డి పాపతోటి భాగ్యరాజ్ లు శాలువాలు కప్పి పుష్ప కుచ్చాలు అందించారు. గతంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించిన తీరు ప్రతి ఒక్కడిని యూత్ కాంగ్రెస్ పట్ల ఆకర్షింప చేయడానికి తాము పడిన కష్టం అనుసరించిన ప్రణాళిక గుర్తు చేసుకొని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. వంశీ చంద్ రెడ్డిని సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు షేక్ సొందుమియా ఉదయ్ జిలాని ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధికి బిఆర్ఎస్ కృషి అమోఘం.

వనపర్తి,అక్షిత ప్రతినిధి:

వనపర్తి పట్టణంలోని 31, 32 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు గురువారం పర్యటించారు. పర్యటనలో పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరు చెప్పి విధ్వంస పాలన కొనసాగిస్తోంది అని విమర్శించారు. పట్టణంలో జరుగుతున్న సిసి రోడ్ల పనులకు తగిన నిధులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి వల్లే లభించాయని తెలిపారు. టిఇయుఎఫ్ఐడిసి నిధుల ద్వారా రూ.50 కోట్లు పట్టణ అభివృద్ధికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 32వార్డులో బస్తీ దవాఖాన, కెడీఆర్ పార్క్, వీధివీధుల్లో రోడ్లు, మంచినీటి సరఫరా బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500, ఆసరా పింఛన్లు 4000, నిరుద్యోగ భృతి, స్కూటీలు వంటి హామీలు ఇస్తూనే ఆచరణలో పెట్టలేదని ఆరోపించారు.అదే రోజు పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి జన్మదినాన్ని నాయకులు కేక్ కట్ చేసి జరిపారు. అదే సమయంలో జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చిలుక సత్యాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, ప్రతినిధులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, సయ్యద్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్, ఖాదర్, డాక్టర్ డ్యానియల్, యుగంధర్ రెడ్డి, బెంగాలీ రఘు, నాశనల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండను టిబి రహిత జిల్లాగా చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ జిల్లాను క్షయ (టిబి)రహిత జిల్లాలీగా తీర్చిదిద్దేందుకు సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మన దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్య ఆరోగ్యశాఖకు ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని టీబిని సైతం జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ఒక సవాల్ గా స్వీకరించాలని అన్నారు . ఇందుకు వైద్య ఆరోగ్యశాఖ తోపాటు, సంబంధిత శాఖలు కృషి చేయాలని చెప్పారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు విధులను సాధారణ పద్ధతిలో నిర్వర్తించకుండా, గుర్తింపు వచ్చేలా పనిచేయాలన్నారు. అక్టోబర్ 2 నాటికి క్షయ రహిత నల్గొండగా దిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆశా ఏఎన్ఎంలు గ్రామాలకు వెళ్లి ప్రజలకు టిబి పట్ల అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి చైతన్యం చేసి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండడం, దుమ్ము, ధూళి ఎక్కువగా ఉన్నందున, ఈ ప్రాంతంలో టిబి వచ్చేందుకు ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడిప్రజలకు, ప్రత్యేకించి రైస్ మిల్లులో పనిచేసే వారు, డ్రైవర్లు, హమాలీలు, ఇతరులు అందరికి పరీక్షలు నిర్వహించేందుకు ఒక షెడ్యూల్ రూపొందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలనిచెప్పారు. అలాగే ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామ పంచాయతీని సందర్శించి టీబిపై అవగాహన కల్పించాలన్నారు .బాగా పనిచేసిన ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున సుమారు 20 లక్షల రూపాయల విలువచేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ రే మిషన్ ను వైద్య ఆరోగ్య శాఖకు ఇస్తున్నందుకు ఆమె రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ టీబి ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు సర్వేను ముమ్మరం చేయడం , గుర్తించిన రోగులకు వైద్య పరీక్షలతో పాటు, క్రమం తప్పకుండా చికిత్స అందించడం, జిల్లా నుండి పూర్తిగా టీబిని నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు .

# ఘనంగా బిజెపి మహిళా మోర్చా దిశ కమిటీ సభ్యులు సుజాత జన్మదిన వేడుకలు..

పటాన్ చేరు అక్షిత ప్రతినిధి..





గురువారం రోజు పటాన్ చేరు లో తన నివాసంలో మిత్రులు, కార్యకర్తల మధ్యన పార్టీ సీనియర్ నాయకులు మహిళా మోర్చా , దిశ కమిటీ సభ్యులు శ్రీమతి.కే.సుజాత జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. తన మిత్రులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి మహిళలకు అందేల చూస్తూ, వారి అండగా నిలుస్తూ మరియు ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే ఒక మంచి నాయకురాలు కోవిడ్ – 19 లాక్‌డౌన్‌లో అందరితో సమానంగా వారి అమూల్యమైన సేవలు వర్ణనాతీతం. అందరితో కలిసికట్టుగా శ్రీమతి.కే.సుజాత పటాన్చెరులో మరియు జిల్లలో కార్యకర్తలతో సమానంగా నిత్యవాసర సేవలను అందించారు... అందరి ఆదరాభిమానం మన్నలు పొందారు.. గొప్ప మనసున్న నాయకులు అందరి ఆత్మ బంధువు వారి పుట్టినరోజు సందర్భంగా శ్రీమతి.కే.సుజాత , బిజెపి సీనియర్ నేత ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ రాజు, కౌన్సిలర్ తెల్లాపూర్ మున్సిలిటీ, మరియు పటాన్ చేరు అడ్వకేట్ బి నాగరాజు యాదవ్, శిరీష్, ప్రశాంత్, సాయి, రాజు ముదిరాజ్, వినోద్ కుమార్ ముదిరాజ్, సాయిచందు ముదిరాజ్, రజనీ, జ్యోతి, శిరీషా, మరియు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ మరియు చిట్ల. శివ కుమార్ ముదిరాజ్, పిఆర్ మీడియా కన్సల్టెంట్ ఈ సందర్భంగా శ్రీమతి.కే.సుజాత, బిజెపి సీనియర్ నేత జిల్లా మహిళా మోర్చా , దిశ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.., తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే రేగాని పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు



ఖమ్మం /అక్షిత బ్యూరో :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ నిన్న పరమపదించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు కరకగూడెం మణుగూరు పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య కుర్రి నాగేశ్వరరావు కుంట లక్ష్మణ్ సతీష్ రెడ్డి కరకగూడెం మండలం సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి రేగా సత్యనారాయణ అక్కి నరసింహారావు పోలిశెట్టి సత్తిబాబు రేగా లక్ష్మణరావు ఆవుల నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### మంచాల మండలంలో 108.50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

గ్రామ స్వరాజ్యం స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం రోజున మంచాల మండల పరిధిలోని లింగంపల్లి తాళ్లపల్లిగూడ తిప్పాయిగూడ చిత్తాపూర్ రంగాపూర్ చీదేడు గ్రామాల్లో పర్యటించినఆయన రూ.108.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో మంచాల మండలంను అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంచారని ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచి గ్రామ స్వరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి భూపతిగల్ల మహిపాల్ పాండురంగారెడ్డి గుండమోని జయమ్మ మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ వింజమూరి ప్రేమాకర్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గోరె వీరేష్ గౌడ్ పెర్క మూర్తి జిలమోని సత్తయ్య నూతనగంటి సధానందం జెనిగ వెంకటేష్ అనంగల్ల యాదయ్య సుంకరి పాండరీనాథ్ ఎర్పుల యాదయ్య కిషన్ నాయక్ కారింగు జంగయ్య గౌడ్ ముచ్చర్ల వెంకటేష్ గుడిమల్ల చంద్రయ్య మాసయ్య గౌడ్ మార సురేష్ బూరుగు ఐలేష్ యాదవ్ అశ్వల బాలరాజు తిరుమలేష్ కోటి నాయక్ జిలమోని పాండు బాల్ రెడ్డి మాధవరెడ్డి రామకృష్ణ యశమోని శేఖర్ కందకట్ల జైపాల్ రెడ్డి గణేష్ యాదవ్ కొమురయ్య చంద్రయ్య అనిరెడ్డి జంగారెడ్డి భరత్ రెడ్డి పాలకూర శేఖర్ కాట్రోత్ రాజు చేతాళ్ళ సతీష్ గాలయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్ కసరమోని రాజేష్ యాదవ్ అనిల్ రాజు ఎన్నిదుల సురేష్ ఎర్పుల రాజు మరియు ఎంపీడీఓ బాలశంకర్ ఎమ్మార్వో ప్రసాదరావు పంచాయతీ రాజ్ డీఈ ఇంద్రసేనారెడ్డి ఏఈ మల్లారెడ్డి తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాల వయస్సులో బూస్టర్ డోసు నాలుగు తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది.. .

## .డాక్టర్ ఎల్. నాగేశ్వర్ రావు

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి:

టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. హైదరాబాద్‌లోని పీడియాట్రిక్స్ కన్సల్టెంట్, డాక్టర్ ఎల్. నాగేశ్వర్‌రావు ఎం.డి పీడియాట్రిక్స్ వారు మాట్లాడుతూ నాలుగు నుండి ఆరు సంవత్సరాల మధ్య, పిల్లలు పాఠశాల మరియు ఇతర ప్రదేశాలలో ఎక్కువ గా తమ తోటి వారిని కలుసుకోవటం తో పాటుగా పెద్ద సంఖ్య లో ప్రజలను కలుసుకోవటం చేస్తారు. ఆ పిల్లలకు చిన్నతనంలో అందించిన టీకాలు అందించే రోగనిరోధకత శక్తి తగ్గుతున్నందున ఈ దశ వైద్యపరంగా ముఖ్యమైనది. ఈ దశలో డిటిపి మరియు పోలియో బూస్టర్‌ను అందించడం వలన ఒకప్పుడు అధికంగా కనిపించిన ప్రమాదకర వ్యాధుల నుండి నిరంతర రక్షణ లభిస్తుంది అని అన్నారు. పొరుగు దేశాలలో పోలియోవైరస్ వంటి వ్యాధులను నిరంతరం గుర్తించడం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో దాని నిశ్శబ్ద వ్యాప్తిని గమనించటం చేస్తారు. నిపుణులు కూడా ఈ దిశగా తగు జాగ్రత్త లు తీసుకుంటుంటారు. జనాభా స్థాయి లో రోగనిరోధక శక్తిని కొనసాగించకపోతే తిరిగి పుంజుకునే ప్రమాదం ఉందని ప్రపంచ మరియు జాతీయ నిఘా డేటా నిర్ధారించింది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. పాఠశాల ప్రవేశ వయసులో బూస్టర్ టీకాలు ఇమ్యూనైజేషన్ షెడ్యూల్‌లో ఒక ముఖ్యమైన తనిఖీ కేంద్రంలా పనిచేస్తుంది. ఇది ఏదైనా తప్పిపోయిన లేదా ఆలస్యమైన మోతాదుల కారణంగా ఎదురయ్యే సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. నిరంతర ప్రయత్నాల కారణంగా నియంత్రణలో ఉన్న వ్యాధుల నుండి మన మొత్తం రక్షణను బలోపేతం చేస్తుంది" అని డాక్టర్ రావు జోడించారు.



ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరిం చబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరి ంచాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి అని తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

## -పకడ్బందీగా సంస్థాగత నియామకాలు

## -సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతమని సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు మాజీ ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ గ్రామ శాఖ మండల శాఖ జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు. అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు.ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు.నాతో పాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవహారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవేక్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు. వివిధ కార్పోరేషన్లు వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతిపాదనలు 12వ తారీకు వరకు పిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికార%శీ% లో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు. అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ నగర కాంగ్రెస్ కమిటీ భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు.ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని



అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపే దానికి కృషి చేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు ఖమ్మం పాలేరు మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు వైరా సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి ఖమ్మం సిటీ కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి టిపిసిసి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పుచ్చకాయల వీరభద్రం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్ జెర్రిపోతుల అంజనీ కుమార్ కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి హెలిప్యాడ్ స్థలాని పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 20 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేస్తున్న సందర్భంగా గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో హెలిప్యాడ్ సభ స్థలాన్ని దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆర్డిఓ రమణా రెడ్డితో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ పర్యవేక్షణలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిఎంఆర్ టీం సభ్యుని పరామర్శించిన మండల నాయకులు



**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో బుధవారం చోటుచేసుకున్న ఊహించని సంఘటనలో టిఎంఆర్ టీం సభ్యుడు మనిగిళ్ల శివ యాదవ్ కుడికాలు గాయపడింది. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టిఎంఆర్ టీం సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్ చికిత్సను ఏర్పాటు చేశారు.గాయపడ్డ శివయాదవ్ పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, గురువారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ కె. రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ సర్పంచులు బి. రమేష్, రాధాకృష్ణ, చింతకాయల వెంకటేష్, మండల నాయకులు గట్టు యాదవ్, మధిర శ్రీశైలం, వెల్టూర్ వివేక్, టైలర్ రవి, రాఘవేందర్, అల్వాల సుదర్శన్ రెడ్డి, రాము, అమ్మపల్లి బాలు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ వన మహోత్సవంలో హార్టికల్చర్ అధికారి బెల్లం రాధిక సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంప్లాయ్ కే వెంకటరెడ్డి ఎం శంకర్ రెడ్డి శివ రెడ్డి పాషా భాస్కర్ నర్సిరెడ్డి బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



# బిజేపి పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో గురుపౌర్ణమి వేడుకలు

**-ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఈ గురు పౌర్ణమి పురస్కరించుకొని నేలకొండపల్లిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన గురువులకు సన్మానం చేశారు. మండల కేంద్రం లో వివిధ ప్రభుత్వం పాఠశాలలో విద్యబోధన ఇస్తున్న గురువులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులను విద్యార్థులు ఎలా గౌరవించాలో విద్యార్థులు గురువులతో ఎలా ప్రవర్తించాలో తల్లిదండ్రుల తర్వాత గురువులే దైవంతో సమానమని వారే మార్గదర్శకులని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు సురేపల్లి జ్ఞానరత్నం మండల ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ మల్లెబోయిన గోవిందరవు మండల ఉప అధ్యక్షులు పురాణం దివాకర్ కొండా హర్షవర్ధన్ కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణ నాగేశ్వరావు నేలకొండపల్లి పట్టణ కన్వీనర్ ఎలిగేటి గిరి యువ మోర్చా నాయకులు గెల్లా నాగసాయి కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పెంపకంలో విద్యార్థులు ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి

## పాఠశాలను గ్రీన్ కారిడార్ గా తీర్చిదిద్దాలి.....

## కోదాడ మండల విద్యాధికారి ఎండి . సలీం షరీఫ్.




కోదాడ అక్షిత ప్రతినిధి

పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో ఔషధ వనం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మండలం ఎంఈఓ సలీం షరీఫ్అన్నారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ( సి జి ఆర్) సంస్థ , యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "ప్రత్యేక సిమెంట్ గూనలతో ఔషధ వనం ఏర్పాటు చేసి కలబంద, నల్ల పసుపు, వాము, మింట్ ప్లాంట్, రణపాల, మల్టీ విటమిన్, తెల్ల ఉసిరి, నిమ్మగడ్డి, తమలపాకు, నల్లేరు, గోరింటా, షుగర్ ప్లాంట్, తులసి రకాల మొక్కలు నాటారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలో "ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ " కమిటీల ద్వారా మొక్కలను పెంచడంలో శ్రద్ధ చూపాలని కోరారు. మొక్కలు నాటిన వారిలో సి జి ఆర్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎండి. రఫీద్దీన్ , సి జి ఆర్ అడ్మిన్ ఆఫీసర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పి. అనుదీప్, సూర్యాపేట జిల్లా సి జి ఆర్ కోఆర్డినేటర్ ఎం. శంకరయ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్ కే. కోటయ్య పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి, బదుగుల సైదులు, రవికుమార్, శ్రీనివాసరావు ,పాఠశాల సిజిఆర్ యంగ్ ఎర్త్ లీడర్స్ పాల్గొన్నారు.

# అజ్ఞానం నుండి జ్ఞానం వైపు నడిపించేది గురువు.



డిండి, అక్షిత ప్రతినిధి :

అజ్ఞానం అనే అంధకారం నుండి జ్ఞానం అనే వెలుగు మార్గములో నడిపించే గురువు మనకు బోధించి అజ్ఞానాన్ని దూరం చేసే రోజే గురుపౌర్ణమి గురు పౌర్ణమి సందర్భంగా డిండి మండల కేంద్రం లోని భగవత్ గీతా పారాయణ సభ్యులను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ. టీ. కృష్ణ మాట్లాడుతూ గురు పూర్ణిమ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. భారతీయ సనాతన ధర్మంలో గురువుకు,గురు పరం పరకు ఎంతో ప్రాధాన్యం ఉంది. లౌకిక, అ లౌకిక విషయాలపై అవగాహన కల్పిస్తూ జీవితంలోని ప్రతి దశను ఎలా తీర్చిదిద్దుకోవాలో బోధిస్తూ మార్గదర్శనం చేసే గురు వులను దైవ సమానులుగా భావించే సంస్కృతి మనది. అజ్ఞానా ంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును చూపిస్తూ మార్గ దర్శనం చూపించే గురువులను గౌరవించాలని అయన అన్నారు. ఈ సందర్భంగా బికుమాండ్ల చిన్న ఈశ్వరయ్య, హనుమాండ్ల కేశవులు,కాసం రామస్వామీ, మురళీ,ఎలకుర్తి వేణు గోపాల్, ఎలకుర్తి రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకారు సైదా, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్,నోముల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

కొమురవెల్లి అక్షిత న్యూస్:





కొమురవెల్లి మండలంలోని రసులాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రసులాబాద్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రానివారికి రెండవ విడతలో తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, ఫ్యాక్స్ చైర్మన్ మెరుగు కృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్

కొమురవెల్లి అక్షిత న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన దళిత ఎస్సీ, ఎస్టీలకు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ డిమాండ్ చేశారు. దళిత ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 6 లక్షల ఇస్తామని మోసపూరితమైన హామీ ఇచ్చారన్నారు. దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పథకంకు 12 లక్షల ఇస్తామని, ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్ మరియు అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీ 28 శాతం, ఎస్టీలకు 12 శాతం వాటా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేటు కంపెనీల్లో రిజర్వేషన్లు కల్పన చేయిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారు అని



గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టామని హెచ్చరించారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో గీతా ప్రవచనం, గోరింటాకు సంబరాలు...




శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయము, హుడా కాలనీలో బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ మహిళ మోర్చా సమక్షంలో గీతా పారాయణ ప్రవచనం మహిళలకు ఆషాడమాసం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు.అలాగే వివిధ కళాకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత కొన్ని వేల సంవత్సరాల నుంచి లోకాన్ని ప్రభావితం చేస్తూ ఉంది. ప్రపంచం ఎంతగా మారినా, మనిషి జీవితం ఎంత మారినా భగవద్గీత ఇప్పటికీ మనకి దారి చూపిస్తూనే ఉంది. పుట్టుక దగ్గర నుంచీ చావు దాకా, నాయకత్వం దగ్గర నుంచీ యుద్ధం దాకా ప్రతి రంగానికీ ఉపయోగపడుతోంది అన్నీ సందర్భంగా తెలియజేశారు. అలాగే గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని జరుపుకునే సంబరాలు అని, ఇది ఒక సంప్రదాయ పండగలాగా తెలంగాణలో జరుపుకుంటారని, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని, ఈ సంబరాలు ఆషాడ మాసంలో ప్రత్యేకంగా మహిళలు జరుపుకుంటారని, ఈ గోరింటాకు సంబరాల కార్యక్రమాన్ని మహిళలు ఇంత పెద్ద ఎత్తున జయప్రదం చేసినందుకు, వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మోహన్ రావు , మహేశ్వర్ , వేముల వేణుగోపాల్, మహిళా నాయకులు పద్మ, మేరీ , పార్వతి , నిర్మల , వినయ, దేవాల్ , శ్రీనివాస్ యాదవ్ , పవన్ , నవీన్ ు పాల్గొన్నారు.



# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## -ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్ బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు.నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు.ఇచ్చిన మాట తప్పి ఎన్నికలను జీఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు ప్రజలు వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్ ప్రణీల్ చందర్ సుర్వి యాదయ్య గౌడ్ దేవి రవీందర్ సుప్ప ప్రకాష్ వల్లూరి వీరేష్ నవీన్ సాగర్ రాజేష్ మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో గురుపౌర్ణమి వేడుకలు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గురుపౌర్ణిమ ను పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలో దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ని విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు గురువుల ప్రాముఖ్యతను వివరించారు.గురువు ఒక దిశా నిర్దేశకుడు మాత్రమే కాకుండా విద్యార్థి జీవితాన్ని మారుస్తున్న మార్గదర్శకుడని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ గురువు అంటే కేవలం విద్య బోధించేవాడు కాదు. జీవితం లో విలువలు క్రమశిక్షణ నైతికతలను బోధించే ప్రేరణాత్మక శక్తి కూడా విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో గురువు పాత్ర అత్యంత కీలకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశాయిపేట పోచం మైదాన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నర్సంపేట కాశిబుగ్గ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ టి డబ్ల్యూ జేఎఫ్ రాబోవు రోజుల్లో సంగాలకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కార్డులు ఇంద స్థలాల కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందని జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా త్వరలోనే అన్ని సంఘాలను కలుపుకొని నిర్వహిస్తున్నామని ఫీజు డిస్కౌంట్ విషయంలో కూడా అధికారులతో మాట్లాడి ప్రైవేట్ స్కూళ్లలో రాయితీ ఇచ్చేలా చర్యలు చేపడుతున్నామని జర్నలిస్టులకు వృత్తిపరంగా వచ్చే సమస్యలపై నిరంతరం పోరాడుదాం అని ఈ సందర్భంగా ఐక్యంగా తమ హక్కుల సాధనకు సహకరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల స్వామిదాస్, ఉపాధ్యక్షుడు వెల్లి రాజేందర్, సహాయ కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర కమిటీ రాంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్, సభ్యులు వై రవికుమార్, సతీష్, పోలేపాక మధు, దామెర రాజేందర్ సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్లేష్ కోశాధికారి భాను సురేష్ సభ్యులు కందాలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఆప్ నేత పసుమర్తి శ్రీనివాస్ అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పసుమర్తి శ్రీనివాస్ అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమ్ఆద్మీ పార్టీ తెలంగాణా పిలుపు మేరకు విద్యారంగం వైద్యరంగం పై ప్రభుత్వం నిర్లక్ష్యం కు నిరసనగా చలో సెక్రటేరియట్ పిలుపు ఇచ్చింది.ఈ కార్యక్రమం విజయవంతం కాకుండా అడ్డుకునేందుకు నేలకొండపల్లి లో మాపార్టీ పాలేరు ఇన్చార్జి ఆమ్ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ ను ముందస్తు అరెస్టు చేసి నేలకొండపల్లి పోలీసు స్టేషన్లో నిర్బంధించారు. ఇలాంటి నిర్బందాలు విధించడం ద్వారా ఉద్యమాలను ఆపలేరు.శ్రీనివాస్ అరెస్టు ను ఆమ్ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. శ్రీనివాస్ కుటుంబం లో ఆరోగ్యపరిస్థితి బాగాలేదు.కనుక ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# అర్హులకు సామాజిక భద్రత...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అర్హులైన వారందరికీ పెన్షన్లు అందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ.. సెర్ప్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ కమిషనర్ కు, బిల్ కలెక్టర్ లకి,పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, టెక్నికల్ స్టాఫ్ కు, ఎన్ ఎఫ్ బి ఎస్ సిబ్బందికి చేయూత పింఛన్ల పైన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై మాట్లాడుతూ... నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీం నందు జనగామ జిల్లాను ముందంజలో నిలబెట్టాలన్నారు.అర్హులైన పింఛన్దారుల వివరాలను పోర్టులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. వృద్ధులు ,దివ్యాంగులు వితంతువులు,నేత కల్లుగీత, బీడీ కార్మికులకు,ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు చేయూత పెన్షన్ల రూపంలో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెర్ప్ పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావు... పెన్షన్ల వివిధ రకాలైన అర్హత అలాగే సాంకేతిక సమస్యలు ఉండే...ఇన్స్టాంట్ స్వాప్, డార్మెంట్ అకౌంట్స్,శాశ్వత వలస తదితర అంశాల పైన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చేయవలసిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డి ఆర్ డి ఏ పీడీ వసంత,అదనపు డి ఆర్ డి ఏ నూరుద్దీన్, డిపిఎం తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**




రామన్నపేట మండల నూతన ఎస్సైగా గురువారం డి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు మీర్ పేట్ మండల ఎస్సై గా విధులు నిర్వహించారు. రామన్నపేట ఎస్సైగా ఉన్న పి మల్లయ్య మీర్ పేట్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నాగరాజు మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా జన్మదినం...!

## సిద్దుల గుట్టలో పూజలు త్వరగా కోలుకోవాలని..గాలి తిరుపతి...!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి సిద్దుల గుట్టలో... జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని... నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా.. గురువారం రోజున గాలి తిరుపతి.. సిద్దుల గుట్ట సిద్దేశ్వర స్వామి సన్నిధిలో అభిషేకం... పాలాభిషేకం... పూజ చక్రస్నానం... కొబ్బరి నీళ్లతో అభిషేకం... పువ్వులు పండ్లతో సమర్పించారు. పూజ లో పాల్గొన్న తెలంగాణ టైలర్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి, సిద్దుల గుట్ట ప్రధాన అర్చకుడు ఓం నమశ్శివాయ...

## డిండి పట్టణంలో నీటి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం

**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి పటణ కేంద్రంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉండడం వల్ల మిషన్ భగీరథ మంచి నీటి సమస్యపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో,మిషన్ భగీరథ ఏఈ,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ తో గ్రామంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చారు.అధికారులు స్పందించి మూడు రోజుల్లో నీటి సమస్య ను పరిష్కరించి డిండి గ్రామానికి 5 లక్షల లీటర్ల తాగు నీరు అందించే విధంగా చొరవ తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరమోని శ్రీను ఏటి కృష్ణ నల్లగంతుల రవి అంజి సైదా కరుణాకర్ బాసిదు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.









# కోదాడలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని తమ్మర సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే సాయిబాబా ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అలంకరణ ,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి, పాటలతో సందడి చేశారు. తధానంతరం కమతం రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులు అన్నదానం కార్యక్రమంలోపాల్గొన్నారు.అదేవిధంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం షిరిడి సాయి నగర్ లో గల శ్రీ సాయి మందిరంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు , టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మాజీ తాజా ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు సుమారు పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు గ్రామ పెద్దలు అలసకాని శరభయ్య, ముంద్రా రంగారావు, ఏ శ్రీనివాసరావు, ముంద్రా శివరామకృష్ణ ,ఎం రామకృష్ణ ,ఆదినారాయణ ,ఎన్ వెంకటేశ్వర్లు ఎం నర్సింగరావు, బొల్లు రాంబాబు ,ముంద్రా రమేష్ పూర్ణయ్య ,సుందర్రావు ,భాస్కర్ రావు , విశ్వేశ్వరరావు, సుధాకర్ రామారావు, వేలాదిమంది మహిళా భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురుపౌర్ణమి సందర్భంగా పోచమ్మ మైదానంలో గల సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో రిటైర్డ్ డిఈ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, కరాటే ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, ఆడెపు సతీష్, మామిడి రమేష్,బస్వరాజు రమేష్ జన్ను శ్యామ్, క్యాతం వేణు,శివా తదితరులు పాల్గొన్నారు..

# ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఈ నెల 14 నుంచి చేపట్టనున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టిజన్ కార్మికులు బత్తిని కర్ణ, చిన్నారావు, గోలి కృష్ణ, కిషన్, ఎండి. అస్లామ్, అర్షద్ బెగ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లో సమ్మె గోడపత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఒకే వ్యవస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని, స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దు చేసి వెంటనే ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ అని ఓ ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచి పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లతో సంబంధం లేకుండా సమ్మెలో ప్రతీ ఒక్క ఆర్టిజన్ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలకు టివి బహుకరణ

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**

సాధారణంగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విద్యార్థుల అవసరాల ను గమనించి పాఠశాలకు 27వేల రూపాయలు ఖర్చు చేసి టీవీని బహుకరించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ తరగతులు వినియోగానికి టీవీ చాలా ఉపయోగపడుతుం దన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు టీవీ బహుకరించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఉపాధ్యా యులు పాఠశాలకు తన వంతుగా ఎంతో కొంత సాయం చేయా లన్నారు. కార్యక్రమంలో బేగంపేట వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఆర్పీలు స్వామి యాదగిరి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాసభ కరపత్రం విడుదల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సిపిఐ నల్లగొండ జిల్లా 23వ జిల్లా మహాసభ కరపత్రాన్ని స్థానిక సిపిఐ కార్యాలయంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈ నెల 15న జరుగుతుందన్నారు. సిపిఐ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో ఆవిర్భవించి ఈ సంవత్సరం 100 సంవత్సరంలో ప్రవేశించి శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తుదన్నారు. నాటి నుండి నీటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది అమరులైనారన్నారు ఆనాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కుందన్నారు. ఆనాడు దున్నే వానికి భూమి కావాలని నినాదంతో పది లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర సిపిఐకి ఉన్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక చట్టాల మీద కార్మికులను రైతులను సమీకరణ చేసి పెద్ద ఎత్తున పోరాటం జరుపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులు ధరలను అదుపు చేయకుండా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను వెంటనే యుద్ధప్రాతీపదికన నెరవేర్చాలన్నారు ఈ కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కార్యదర్శి వల్లంపట్ల వెంకన్న, మండల సమితి సభ్యులు గూగుల్ యాదగిరి, బంటు రాజేశ్వరి, గువ్వల మట్టయ్య, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ, సులోచన, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళలు ప్రజల పక్షాన నిలిచే పోరాట ఆయుధాలు

## నవతెలంగాణ సంపాదకులు రాంపల్లి రమేష్

## ఆగస్టు 20 21 22 తేదీల్లో రామన్నపేట లో జరిగే జిల్లా జానపద సాంస్కృతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రజా కళలు ప్రజల పక్షాన నిలిచే పోరాటా ఆయుధాలని నవ తెలంగాణ సంపాదకులు రాంపల్లి రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఆగస్టు 20,21,22 తేదీల్లో నిర్వహించబోయే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద సాంస్కృతి ఉత్సవాల ఆహ్వానసంఘం సన్నాహక సమావేశంకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గ్రామీణ కళలను తట్టి లేపే విధంగా జానపద సాంస్కృతిక ఉత్సవాలు రామన్నపేట కేంద్రంలో నిర్వహించడం శు భపరిణామంఅని ఈ సంస్కృతికోత్సవా లకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జానపద వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దశాబ్దాల స్వాతంత్ర్యం ఇక్కడి శతాబ్దాల సంకుచితత్వాన్ని జయించలేక పోయిందని అందుకే ఈ దేశం డబ్బుతో పాటు కులం,మతం, ప్రాంతం లింగరూపాల్లో దోపిడి ఇంకా రాజకీయ అధిపత్యం చెలాయిస్తున్నది. దీని నుంచి కల కూడా బయటపడలేకపోవడం మన చైతన్యానికి అవరోధం ఇక్కడ చైతన్యం అంటే మనిషిని అభ్యుదయానికి నడిపించేది ఇప్పుడు కలబందీగా మారి తన చైతన్యాన్ని కోల్పోతుంది అన్నారు. పెట్టుబడి కనుసన్నలో దాని వికార భావాలను ప్రజలపై రుద్దుతుంది అశ్లీలన్నీ, హింసని అవాంఛనీయ ఉద్రేకాన్ని ప్రబోధిస్తుంది సరుకుగా మారి మార్కెట్లో వినియోగ వస్తువుగా విజృంభిస్తుంది. సరుకు మారడానికే ఉపయోగపడుతుంది తప్ప మార్పుకు దోహదపడదు ఇక్కడ మార్పు అంటే అసంఖ్యాకులు అయిన శ్రామిక ప్రజల జీవితాన్ని ఉన్నతీకరించేది. స్వేచ్ఛగా ప్రజల పక్షం వహించి కల మాత్రమే సజీవమైన సజీవ లక్షణాన్ని కలిగి ఉంటుంది అది మాత్రమే ప్రవాహంపై జన హృదయాలను పరవశింప చేస్తుంది. చైతన్యమై పరవళ్ళు తొక్కుతుంది ఆ ప్రవాహాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ చైతన్య ప్రజాపరం చేస్తున్న ప్రజానాట్యమండలి ఆ కర్తవ్యానికి పురంకితమవుతూ రామన్నపేటలో జానపద సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం జానపద సంస్కృతికోత్సవాల ఆహ్వానసంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులుగా కూరేళ్ళ నరసింహచారి,గౌరవ సలహాదారులుగా మేక అశోక్ రెడ్డి,కార్యదర్శిగా ఈర్లపల్లి ముత్యాలు,కోషాదికారిగా గంటెపాక శివ కుమార్, ప్రచార కార్యదర్శిగా కందుల హనుమంతును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్రఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటి సభ్యులు దేశాపాక రవి,నాయకులు జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు మేడి పృధ్వి, గంటెపాక శ్రీ కృష్ణ, గుండు నర్సింహా, తుర్కపల్లి నరేష్, రాధారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

